GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 సంచిక : 268 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ ఆదివారం 19-05-2024 పేజీలు : 3




బ్రాహ్మణ బంధువులు కు ముఖ్యసమాచారం

టీ మీడియా పెళ్లి పందిరి విభాగం వద్ద దేశం లోని వివిధ ప్రాంతాల నుండి సేకరించిన 2000వరకు, అన్ని వయస్సు లు, అన్ని రకాల ఆర్థిక స్థాయి లు ఉన్న.. వధువు, వరులు తో పాటు సెకండ్ మ్యారేజ్ వాళ్ళు, విడో వధువు వరుల వివరాలు అందు బాటు లో ఉన్నాయి. మీకు నచ్చిన సమందం మధ్య వర్తు లు లేకుండ మాట్లాడు కోవచ్చు. వివరాలు కు ఇంచార్జి :7382990365కి కాల్ చేయండి.

# ముప్పు ముంగిట కడెం ప్రాజెక్ట్..

## మళ్లీ సేమ్ సీన్ రిపీటయ్యేనా..?

### అసంపూర్తిగా పనులు

**టీ మీడియా మే 18, నిర్మల్ :**



కడెం ప్రాజెక్ట్‌ను వానకాలం టెన్షన్ వెంటాడుతోంది. జులై మాసం వచ్చిదంటేనే చాలు తొలకరి పలకరించింది మొదలు.. రెండు రోజుల వానలకే నిండుకుండలా మారి ముచ్చటగా మూడో వర్షానికి వరద ఉప్పెనలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతోంది కడెం. వరుసగా రెండేళ్లు వరద కష్టాలను ఎదుర్కొన్న కడెం ముచ్చటగా మూడవసారి వరదలను తట్టుకునేందుకు సిద్దమవుతోంది. గత రెండేళ్లుగా నిధుల లేమితో కొట్టామిట్టాడుతూ, మరమ్మత్తులకు నోచుకోలేక వరదల్లో మునుగుతూ తేలుతూ ప్రయాణం సాగించింది కడెం ప్రాజెక్ట్. ఈసారి మాత్రం అలాంటి పరిస్థితులను బలంగా ఎదుర్కుంటానంటోంది.తెలంగాణలో కొత్త ప్రభుత్వం రాకతో సమయానికి నిధులు విడుదలవడంతో పాత కష్టాలకు చెక్ పెట్టి మరమ్మత్తులతో కొత్త హంగులద్దుకుంటోంది కడెం ప్రాజెక్ట్. అయితే మరమ్మత్తు పనులు నత్తనడకన సాగుతున్నాయి. వర్షకాలం ప్రారంభకంటే ముందే మరమత్తులు పూర్తి కాకుంటే మళ్లీ పాతకథ పునరావృతం కావడం పక్కా అన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మరి ఈసారైన జులై టెన్షన్.. కడెం ప్రాజెక్ట్ గట్టెక్కగలుగుతుందా..? తొలి వరద ముప్పును ఈసారి తట్టుకోగలుతుందా. ప్రస్తుత కడెం పరిస్థితేంటి.?కడెం ప్రాజెక్ట్.. నిర్మల్ జిల్లా పెద్దూరు మండలంలో కడెం నదిపై నిర్మితమైన పురాతన ప్రాజెక్ట్. 1949లో 9 గేట్లతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టగా పదేళ్ల పాటు అత్యదిక కాలం నిర్మాణమై.. 1958లో వినియోగం లోకి వచ్చింది. అయితే వినియోగంలోకి వచ్చిన ఏడాదిలోనే డిజైన్ డిశ్చార్జిని మించి వరద ప్రాజెక్ట్ ను ముంచెత్తడటంతో ఉన్న 9 గేట్లకు అదనంగా మరో 9 గేట్లు అమర్చాలన్న ఆనాటి నిపుణుల సూచించారు. దీంతో 18 గేట్లతో నిర్మాణం పూర్తి చేసుకుని 1969లో పూర్తిస్థాయిలో సాగుకు అందుబాటులోకి వచ్చింది కడెం ప్రాజెక్ట్. అయితే 2022 లో భారీగా పోటెత్తిన వరదతో ప్రమాదంలో పడింది.జూలై 13 న వచ్చిన వరదలతో ఎక్కడ కొట్టుకు పోతుందో అన్న భయాన్ని కలిగించింది. ప్రాజెక్టు డిశ్చార్జ్ సామర్థ్యం 3 లక్షల క్యూసెక్కులు ఉండగా.. ఏకంగా 6 లక్షల క్యూసెక్కుల వరద ముంచెత్తడంతో ప్రాజెక్ట్ ప్రమాదపు టంచుల్లోకి చేరింది. ప్రకృతి పుణ్యాన ఏదోలా బయటపడింది. అయితే ప్రాజెక్ట్ ను కాపాడాల్సిన అధికారులు చేతులెత్తేయడం.. గత ప్రభుత్వం మరమ్మత్తులకు నిధులు విడుదల చేయకపోవడంతో వరుసగా రెండవ సారి కూడా ప్రమాదంలో పడింది. ఈ నేపథ్యంలో 65 ఏళ్లు దాటిన కడెం ప్రాజెక్టు భద్రమా..? కాదా? అనే అంశంపై అధ్యయనం చేసేందుకు రంగంలోకి దిగింది కేంద్ర డ్యాం సేఫ్టీ నిపుణుల కమిటీ.

కడెం ప్రాజెక్టు ప్రధాన స్పిల్ వేను పునర్నిర్మించాలని సూచించింది. డ్యాం 18 వరదగేట్లను, కాలువ పరిస్థితులను, ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో, గేట్ల కౌంటర్ వెయిట్లు, రూప్స్, అదనపు స్పిల్‌వే సామర్థ్యం, గేట్ల విడుదల రూపకల్పన, లోడ్ డిశ్చార్జ్ లను క్షుణ్ణంగా పరిశీలించిన కమిటి కొత్త స్పిల్‌వే నిర్మాణం పక్కా చేపట్టాలని సూచించింది. ప్రభుత్వం మారడం తో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కడెం ప్రాజెక్ట్ పై ప్రత్యేక దృష్టి పెట్టింది. గత రెండేళ్ల అనుభవాల దృష్ట్యా ప్రాజెక్టు 18 గేట్లను ఏకకాలంలో ఎత్తడానికి వీలుగా 5 గేట్లలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ప్రాజెక్ట్ డెడ్ స్టోరేజ్ కు చేరడంతో వేసవి కాలం సాగు కు క్రాప్ హాలీడే ప్రకటించి మరమ్మత్తులు చేపట్టింది. ప్రాజెక్టు పరివాహక ప్రాంతం అంతా దట్టమైన అడవుల్లో ఉండటంతో.. ఎగువన మూడు ప్రాంతాల్లో రెయిన్ గేజ్ స్టేషన్లు ఏర్పాటు చేసి, వాటిని ప్రాజెక్టు వద్ద ఉన్న స్కాడా కేంద్రానికి అనుసంధానం చేసింది ప్రాజెక్ట్ అదికార యంత్రాంగం. వరద సమాచారం అందుకోగానే గేట్లను ఏకకాలంలో తెరిచేందుకు సిద్ధంగా 18 గేట్ల మరమ్మత్తులను వేగవంతం చేసింది. కడెం ప్రాజెక్ట్ కు అదిపెద్ద సమస్య విద్యుత్ వ్యవస్థ. కడెం ప్రాజెక్టు నిర్మించి 60 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఆనాటీ విద్యుత్ వ్యవస్థతోనే నెట్టుకొస్తోంది ప్రాజెక్ట్ యంత్రాంగం. గతంలో వైరింగ్ వ్యవస్థ పని చేయక పలుమార్లు గేట్లు ఎత్తలేని పరిస్థితి నెలకొంది. బ్రిటిష్ కాలం నాటి వైరింగ్, ప్యానెల్ బోర్డ్స్, లైటింగ్ వ్యవస్థలతో తరచూ ఇబ్బందులు త లెత్తుతున్నాయని ప్రాజెక్ట్ సిబ్బంది చెపుతోంది. వాటి స్థానాల్లో కొత్త వైరింగ్, ప్యానెల్ బోర్డ్స్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు సిబ్బంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 18 వరద గేట్లు ఉండగా, వీటిని అపరేట్ చేసేందుకు 450 కిలోవాట్ సామర్థ్యం ఉన్న ట్రాన్స్ఫార్మర్ కావాలి.. కానీ ప్రాజెక్ట్ కి 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్ మాత్రమే ఉండటం.. అది కూడా గ్రామానికి లింకు ఉండడంతో తరచూ కరెంట్ సమస్య తలెత్తుతోంది. దీంతో విద్యుత్ వ్యవస్థ పై ప్రత్యేకంగా అదికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు నిపుణులు.తాజాగా రేవంత్ సర్కార్ కడెం ప్రాజెక్ట్ ను వరదల నుండి కాపాడుకుందేకు.. వరదలకు దెబ్బతిన్న ప్రాజెక్ట్ మరమ్మతులకు రూ.5.46 కోట్ల నిధులు విడుదల చేసింది. అయితే పనులు దక్కించుకున్న కంపెనీ మాత్రం మందకొడిగా పనులు సాగిస్తుండటం మరోసారి వానకాలం కష్టాలను మోసుకొచ్చేలా కనిపిస్తోంది. అయితే ప్రాజెక్ట్ పై ఉన్న 18 గేట్లలలో 9 ఇండియన్ గేట్లలో ఏడు ఇండియన్ గేట్లకు రూలర్స్ అమర్చారు.. మరో రెండు గేట్లకు అమర్చాల్సి ఉంది. మొత్తం 18 వరద గేట్లలలో ఇప్పటి వరకు 11 వరద గేట్లకు రబ్బర్ సీల్స్ అమర్చారు. 9 జర్మనీ గేట్లలో 7 గేట్లకు గేర్ బాక్సు అమర్చారు. మరో రెండింటికి అమర్చాల్సి ఉంది.మరో రెండు జర్మన్ మోడల్ వరద గేట్లకు కౌంటర్ వెయిట్లు, వైర్ రోప్స్ అమర్చాల్సి ఉంది. 9 జర్మనీ గేట్లలలో 7 గేట్లకు బ్రేక్ లైనర్స్ అమర్చగా.. మరో రెండు గేట్లకు అమర్చాల్సి ఉంది. మరో నాలుగు వరద గేట్లకు కొత్త మోటార్లు బిగించాల్సి ఉంది. వైరింగ్, ప్యానెల్ బోర్డ్స్, స్టార్టర్స్, ఎలక్ట్రికల్ పనులు ఇంకా పూర్తి కాలేదు. దీంతో జూన్ రెండో వారం లోగా ఈ పనులన్నీ పూర్తవుతేనే మరోసారి వరద ముంపు నుండి గెలిచి నిలిచే అవకాశం ఉంది. లేదంటే ముచ్చటగా మూడవసారి కూడా కడెంకు వరద కష్టాలు తప్పవు.. దిగువ ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకు కరువవక తప్పదంటున్నారు నిపుణులు. ప్రస్తుతానికి సివిల్ వర్క్ లో భాగంగా స్పిల్వే పనులు వేగంగా కొనసాగుతుండగా ఎలక్ట్రిక్ పనులు మరింత వేగం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రాత్రి భోజనం నిద్ర ఆఫీస్‌లోనే..

### 40 గంటలపాటు

### వినూత్న నిరసన కాకతీయ విశ్వవిద్యాలయంలో గందరగోళం

**టి మీడియా, మే 18,వరంగల్? :**

తెలంగాణలో ప్రత్యేక గుర్తింపు కలిగిన వరంగల్?లోని కాకతీయ విశ్వవిద్యాలయంలో గందరగోళం నెలకొంది. నిత్య వివాదాలతో ఆ విశ్వవిద్యాలయం సతమతవుతుంది. తాజాగా ఇదే యూనివర్సిటీలో పనిచేస్తున్న పార్ట్ టైం లెక్చరర్స్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే 40 గంటలకుపైగా ఆందోళన నిర్వహించారు. ఆయన ఛాంబర్?లోనే భోజనం చేయడంతో పాటు ఏకంగా రాత్రంతా అక్కడే బసచేశారు. విషయం తెలుసుకున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హామీతో ఆందోళన విరమించారు.



### అసలు సమస్య కారణం..?

కే.యూ లో గత కొన్నేళ్లుగా టీచింగ్ ఫ్యాకల్టీ నియామకాలు నిలిచిపోయాయి. దీంతో కాంట్రాక్ట్, పార్ట్ టైమ్ లెక్చరర్స్ విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌తో పాటు పార్ట్ టైమ్ లెక్చరర్స్ దాదాపు 126 మంది గత పదేళ్ళగా పనిచేస్తున్నారు. పార్ట్ టైమ్ లెక్చరర్స్?కు మాత్రం ఆరు నెలలకు ఒకసారి జీతాలు వస్తుంటాయి. ఇదే విషయాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా మంత్రులను కలిసి వారి గోడు వెళ్ల బోసుకున్నారు. తప్పకుండా పరిష్కరిస్తామని చాలా సార్లు హామీ ఇచ్చినప్పటికీ పరిష్కారం మాత్రం కాలేదు.పార్లమెంట్ ఎన్నికల హడావుడి ముగియడంతో పార్ట్ టైం లెక్చరర్స్ అంతా కేయూ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ రమేశ్?ను కలిసి సమస్య పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన వీ.సీ మీరంతా అఫిడవిట్?లు తెచ్చుకోండి ఆర్డర్?లు ఇస్తామని హామి ఇచ్చారని బాధితులు తెలిపారు. ఆనందంతో ఉప్పొంగిపోయిన పార్ట్ టైం లెక్చరర్స్ అంతా అఫిడవిట్‌లు తెచ్చుకున్నారు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. వైస్ ఛాన్స్‌లర్ మొఖం చాటేశాడు. దీంతో పార్ట్ టైం లెక్చరర్స్ అంతా రిజిస్ట్రార్?ను కలిసి మీరైనా సమస్యను పరిష్కరించాలని కోరారు. నిబంధనలకు విరుద్దం ఇదీ.. నేను చేయలేను అని చేతులెత్తేశారని పార్ట్ టైం లెక్చరర్స్ ఆవేదన వ్యక్తం చేశారు.

## భూవివాదంలో మాజీ మంత్రి..

### పోలీసుల అదుపులో మల్లారెడ్డి

**టి మీడియా, మే 18,హైదరాబాద్:**

మాజీ మంత్రి మల్లా రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. మల్లారెడ్డికి, ఇతరులకు మధ్య భూవివాదం నేపథ్యంలో పోలీసులు ఇద్దరినీ పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుచిత్ర పరిధిలోని సర్వే నెం.82లోని తమ భూమిని కబ్జా చేస్తున్నారంటూ మల్లారెడ్డి ఆగ్రహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూమి చుట్టూ అక్రమంగా ఫెన్సింగ్ వేశారని మల్లారెడ్డి పోలీసులకు చెప్పారు. వేసిన ఫెన్సింగ్‌ను కూల్చాలంటూ అనుచరులకు చెప్పారు మల్లారెడ్డి. దీంతో అనుచరులు ఈ ఫెన్సింగ్ మొత్తం నేలకూల్చారు. వివాదంలోని భూమిలో ఘర్షణకు దిగొద్దని ఇద్దరికీ సర్దిచెప్పే ప్రయత్నం చేశారు పోలీసులు. దీనిపై పోలీసులతో పెద్దగా వాగ్వాదానికి దిగారు మల్లా రెడ్డి.తమ భూమిలో ఫెన్సింగ్ వేస్తే చూస్తూ ఎలా ఊరుకున్నారంటూ పోలీసులను నిలదీశారు. కేసు పెడితే పెట్టుకోండి.. తన స్థలాన్నికాపాడుకుంటానంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల ముందే మల్లారెడ్డి అనుచరులు ఫెన్సింగ్‌ను కూల్చి వేశారు. గతంలోకూడా ఆ భూమి మాదేనంటూ 15 మంది బయటకు వచ్చారన్నారు. ఇదిలా ఉంటే ఫెన్సింగ్ వేసిన వాళ్లు పోలీసులతో స్థలంపై స్పష్టత ఇచ్చారు. ఒక్కొక్కరు 400 గజాల చొప్పున 1.11 ఎకరాల భూమిని కొన్నామన్నారు. కోర్టు కూడా తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని కోర్టు ఆరర్?ను పోలీసులకు చూపించారు. స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలని పోలీసులు ఇరువురికి సూచించారు. ఇదే క్రమంలో మల్లా రెడ్డి అనుచరులు ఫెన్సింగ్?ను కూల్చి వేయడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే పరిస్థితి సర్దుమణిగేందుకు మాజీ మంత్రి మల్లారెడ్డి?ని బషీర బాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.





## మెడికల్ షాపులు, క్లినిక్‌లపై అధికారుల కొరడా..

### డ్రగ్స్ రాకెట్‌పై ప్రత్యేక దృష్టి.. క్లినిక్‌లు, మెడికల్ షాపులు సీజ్

**టి మీడియా, మే 18,హైదరాబాద్:**




వరుస తనిఖీలతో తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అధికారులు హడలెత్తిస్తున్నారు. పలు ప్రాంతాల్లో అనుమతుల్లేని క్లినిక్‌లు, మెడికల్ షాపులను గుర్తించి సీజ్ చేశారు. తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారుల తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అనుమతుల్లేని మెడికల్? షాపులు, క్లినిక్‌లపై కొన్నాళ్లుగా ఉక్కుపాదం మోపుతున్నారు. అయితే.. అధికారులు ఎన్ని తనిఖీలు నిర్వహిస్తున్నా.. నకిలీ మందులు, గుర్తింపు లేని మెడికల్ షాపుల వ్యవహారం తెరపైకి వస్తూనే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా.. ఘట్ కేసర్, నర్సంపేట, గోదావరిఖని, జడ్చర్ల, మెదక్‌లో డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడులు చేశారు. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లోని సంపూర్ణ ఆయుర్వేద నిలయంపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా.. డయాబెటిస్‌కు ఆయుర్వేద ఔషధంగా అల్లోపతి డ్రగ్ పౌడర్ మిక్స్?ను అమ్ముతున్న రాకెట్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు ఛేదించారు. ఆయుర్వేద మందులుగా చెప్పబడుతున్న మెట్‌ఫార్మిన్, గ్లిమెపిరైడ్, గ్లిక్లాజైడ్ లాంటి లక్షన్నర విలువైన అల్లోపతి యాంటీ డయాబెటిక్ మందులను అధికారులు సీజ్ చేశారు.వరంగల్ జిల్లా నర్సంపేటలో జెన్ బాక్ట్ ఆయింట్మెంట్?తో పాటుగా గోదావరిఖనిలో తేమెన్ ఇంజక్షన్స్‌ను ఎమ్ ఆర్ పి కన్నా ఎక్కువ ధరలకు అమ్ముతున్న మెడికల్ షాప్‌లను అధికారులు సీజ్ చేశారు. జడ్చర్లలో తప్పుదోవ పట్టించే ప్రకటనలతో అమ్ముతున్న ఆయుర్వేద ఔషధం ఫెమిజోయ్ సిరప్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మెదక్ జిల్లా నిజాంపేట్ గ్రామంలోని ఆర్ఎంపీ పద్మావతి క్వాక్ క్లినిక్‌పై అధికారులు దాడులు నిర్వహించారు. 70వేల రూపాయల విలువైన 40రకాల మెడిసిన్స్‌ను సీజ్ చేశారు డ్రగ్ కంట్రోల్ అధికారులు. ఇక.. ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా క్లినిక్, మెడికల్ దుకాణాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డ్రగ్ కంట్రోల్ అధికారులు హెచ్చరించారు. అనుమతుల్లేకుండా క్లినిక్?, మెడికల్? దుకాణాలు నడిపితే ఇప్పటికైనా మూసివేయాలని.. తనిఖీల్లో దొరికితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మొత్తంగా.. హైదరాబాద్‌తోపాటు తెలంగాణ వ్యాప్తంగా మెడికల్ షాపులపై డ్రగ్ కంట్రోల్ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు.

# ఖరీఫ్ సాగు ఖరారు

- 24 వేల ఎకరాల్లో పంటలు వేస్తారని అంచనా
- పక్క ప్రణాళికతో వ్యవసాయ శాఖ
- విత్తనాలు,ఎరువులు సిద్ధం చేసేలా కసరత్తు

**టీ మీడియా మే 18, మల్హర్ రావు:**
వానాకాలం సాగుకు మండల వ్యవసాయ శాఖ సన్నద్ధమవుతొంది.సీజన్ లో రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులను ముందస్తుగా సిద్ధం చేసేందుకు కసరత్తు ప్రారంభించింది.గతంలో మండలంలో కొన్ని గ్రామాల్లో ఎరువుల కొరత ఏర్పడిన నేపథ్యంలో ఈ సారి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తుగానే పక్క ప్రణాళికతో ముందుకెళుతొంది.ఇప్పటివరకు వ్యవసాయ అధికారులు క్షేత్రస్తాయిలోకి వెళ్లి విత్తనాల,ఎరువుల డీలర్ల వద్దకు వెళ్లి తనిఖీలు చేస్తున్నారు.సొసైటీల డీలర్ల వద్ద ఉన్న డిఎపి,యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువుల లభ్యతపై లెక్కలు వేశారు. సీజన్ ఆరంబానికి ముందుగానే విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు. మండలంలో పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు దిక్కులు దున్నుకోని సిద్ధం చేసుకున్నారు.సీజన్ ఆరంభంలో సరైన వర్షాలు కురిస్తే వెంటనే పత్తి విత్తనాలు పెట్టుకోవడంతోపాటుగా వరినార్లు పోసుకునేందుకు సిద్ధవుతున్నారు.రైతుల అవసరాలకు అనుగుణంగా మండల వ్యవసాయ అధికారులు ప్రణాళిక రూపొందించుకుంది.



### పంటల సాగు అంచనా ఇలా..

మండలంలో మొత్తం 15 గ్రామపంచాయతీల పరిధిలో 22 రెవెన్యూ గ్రామాల్లో 24 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయునట్లుగా వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. వరి 160,00, పత్తి 3,500, మిర్చి 2,500,ఇతర పంటలు 15,00 ఎకరాల్లో సాగు చేయునట్లుగా అంచనా వేసినట్లుగా మండల వ్యవసాయ అధికారి ఏ.సుధాకర్ తెలిపారు.అదే విధంగా యూరియా,డిఎపి,కాంప్లెక్స్ ,ఎంవోపి తదితర 6,890 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉంటాయని అంచనా వేశారు.

# జీలుగ పంపిణీ ఎప్పుడో..?

- సొసైటీలకు చేరని సబ్సిడీ విత్తనాలు
- అదును దాటుతొందని రైతులు ఆందోళన

**టీ మీడియా మే 18, మల్హర్ రావు:**
రైతులకు సబ్సిడీ జీలుగ విత్తనాలు సకాలంలో అందించే విషయంలో వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మే నెల పూర్తి కావస్తున్నా ఇంతవరకు మండలంలో జీలుగ విత్తనాలు పంపిణీ చేయలేదు. సొసైటీలకు ఇంకా స్టాక్ రాలేదని, ఇంకా వారం రోజులు పడతుందని వ్యవశాఖ అధికారులు పేర్కొంటున్నారు. దీంతో వానాకాలం సీజన్ పనులు అలస్యయ్యే పరిస్థితి కనిపిస్తోంది. నెలకు, పంటకు మేలు చేసే పచ్చిరొట్ట ఎరువు కోసం రైతులు మే మొదటి వారంలోనే జీలుగ విత్తనాలను కొనుగోలు చేసి పొలాల్లో చల్లేవారు.తొలకరి వర్షాలకు పెరిగిన చెట్లను 40 రోజులకు ట్రాక్టర్ తో కలియ దున్ని నాట్లు వేస్తారు.కానీ జీలుగ విత్తనాలు ఇప్పటి వరకు సొసైటీలకు రాకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. విత్తనాలు ఎప్పుడు వస్తాయని ఎదురు చూస్తున్నారు.

### 500 మెట్రిక్ టన్నులు అబసరం..

మండలానికి 500 మెట్రిక్ టన్నుల జిలగ విత్తనాలు అవసరమని వ్యవసాయ శాఖ జిల్లా ఉన్నతాధికారులకు ఇండెంట్ పంపినట్లుగా తెలుస్తోంది. ఇందులో ఇప్పటి వరకు మండలానికి రాలేదు. దీంతో రైతులు బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధరకు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. అధికారులు ఇక ఆలస్యం చేస్తే సొసైటీలకు సరఫరా చేసిన ప్రయోజనం ఉండదని రైతులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ మండల వ్యాప్తంగా 16 ఎకరాల్లో వరి సాగు కానుంది. కనీసం 10 వేల ఏకరాలకైనా జీలుగ అవసరం ఉంటుంది. నెలాఖరుకైన రైతుల చేతికి సబ్సిడీ జిలుగ విత్తనాలు అందిస్తే ఉపయోగకరంగా ఉంటుందని పలువురు రైతులు చెబుతున్నారు.



### సబ్సిడీపై..

ప్రతి వానాకాలం సీజన్ ముందు రైతులకు అందజేసే జీలుగ విత్తనాల సబ్సిడీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు.గత రెండేళ్లుగా 60-65 శాతం సబ్సిడీపై విత్తనాలు ఇచ్చారు. కిలో ధర ఖరారైతే కానీ ఎంత అనేది తమకు సమాచారం ఉండదని సంబంధించిన అధికారులు పేర్కొంటున్నారు.




## సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**టీ మీడియా, మే 18, వనపర్తి బ్యూరో :**
ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శనివారం ఆదేశించారు. ఐ డి ఓ సి లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ప్రసంగిస్తూ మే 24 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పగటి బందీగా నిర్వహించేందుకు సంబంధిత సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ భద్రత దండా బస్సు ఏర్పాటు చేయాలని అడిషనల్ ఎస్పీ రాందాస్ తేజావత్ ను సూచించారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్. సమయానికి టీ. ఎస్. ఆర్టీసీ బస్సులు నడవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతులతో పాటు ప్రథమ చికిత్స కిట్లు తో ఏ. ఎన్. ఎం ఆశ వర్కర్లను నియమించాలని వైద్య అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్న ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేసే విధంగా తాసిల్దార్ లో చర్యలు తీసుకోవాలని జిరాక్స్ సెంటర్ ల ను మూసి ఉంచే విధంగా చూడాలని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఉండే విధంగా చూడాలని అవసరమైనచోట స్కేబ్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.
వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ మోడల్ అధికారి సి . మద్దిలేటి ప్రసంగిస్తూ మే 24 నుండి జూన్ 3 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు వనపర్తి జిల్లా నుండి6134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు3978 ఉండగా ద్వితీయ సంవత్సరం2156 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 గంటలనుండి 12.00 గంటల వరకు మొదటి సంవత్సరం మధ్యాహ్నం 2. 30 నిమిషాలు వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఉంటాయని వివరించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. వనపర్తి జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ ఎం నాగేష్. వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్. వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జై చంద్ర మోహన్. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. తాసిల్దార్ కిషన్ నాయక్. వనపర్తి డిపో వనపర్తి జిల్లా టీ. ఎస్. ఆర్టిసి డి. ఎం. వై. వేణుగోపాల్. తదితరులు ఉన్నారు.




## హైదరాబాద్‌లో భారీ వర్షం - వనస్థలిపురం వద్ద భారీగా వరద నీరు


**టి మీడియా,మే 18,హైదరాబాద్:**
హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. నగరంలోని మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, నిజాంపేట్, ప్రగతినగర్, మేడ్చల్, కండ్లకోయ, దుండిగల్, గండిమైసమ్మ, ఎల్బీనగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది..
హైదరాబాద్‌లో గంటకు 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది.

**చెరువును తలపించిన జాతీయ రహదారి..**
వనస్థలిపురం చింతలకుంట వద్ద జాతీయరహదారిపై భారీగా వరదనీరు చేరడంతో చెరువును తలపించింది. దీంతో పనామా- ఎల్బీనగర్ మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి..

## రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేలు

- ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావ్ పటేల్, పైడి రాకేశ్ రెడ్డి

**టీ మీడియా మే 18,హైదరాబాద్:**
సచివాలయంలో రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావ్ పటేల్, పైడి రాకేశ్ రెడ్డిబీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామారావ్ పటేల్, పైడి రాకేశ్ రెడ్డి ఇవాళ తెలంగాణ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పంటల కొనుగోలుపై పరిష్కారం దిశగా నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. ఈ మేరకు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు. వానలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పినా అది అమలు కావడం లేదని చెప్పారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనాలని అన్నారు.రైతులకు బోనస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేసి రైతులకు ఉపశమనం కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు రసీదులు ఇవ్వడం లేదని సీఎంకి చెబితే అధికారులను పిలిచి సీఎం ఆదేశాలు జారీ చేశారని చెప్పారు.మిగిలిన రైతు బంధుతో పాటు, రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కోరామని అన్నారు. తమ వినతిపై ప్రభుత్వం స్పందించకుంటే బీజేపీ ఉద్యమ కార్యాచరణతో ముందుకు వెళ్తుందని చెప్పారు. దేశంలో పదేళ్లుగా బీజేపీ సుస్థిర పాలనను అందిస్తోందన్నారు.





## ఏరియా హాస్పిటల్‌ను సందర్శించిన దయానంద్ ముదిరాజ్

**టీ మీడియా, మే 18, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ని వనపర్తి నియోజకవర్గ కాంటెస్టెడ్ స్వత%శీ%త్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, ఉపాధికి నూతన ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి. ఎప్పటి కప్పుడు అధికారులు వారి విధుల పట్ల అంత :కరణ శుద్ధి తో పని చేయాలి. ఉన్నత అధికారుల పర్యవేక్షణ తో ప్రజలకు సేవలు ప్రభుత్వ పథకాలు అందేలా ఉండాలని కోరారు.హాస్పిటల్ సిబ్బందితో రోగులకు వసతులు, శానిటైజేషన్ తదితర అంశాల గూర్చి చర్చి%శీ%చారు.
వనపర్తి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పని చేస్తున్న శానిటైజేషన్, సెక్యూరిటీ సూపర్వేజర్ లకు రెండు నెలల నుంచి బకాయి వేతనాలు ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లి%శీ%చే దిశగా అధికారులు దృష్టి సాగించాలని కోరారు.

## మూగజీవులన ముద్దాడిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, మే 18, వనపర్తి బ్యూరో :**
వ్యవసాయం పట్ల మక్కువ, క్షణం తీరిక ఉన్నా మూగజీవుల పోషణ వాటి పట్ల ఆప్యాయత.రాబోవు తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ నిరంజనుడు. మాజీ వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డి శనివారం చేవెళ్ల దగ్గర బస్తిపూర్ గ్రామములో డాక్టర్.శరత్ నిర్వహిస్తున్న మేకల, గొర్రెల పెంపకం క్షేత్రాన్ని సందర్శించి మూగజీవులను ఆప్యాయతతో హత్తుకొని ముద్దాడారు. వాటిని సాకుతున్న విధానాన్ని తెలుసుకొని తను చేపడుతున్న నూతన వ్యవసాయ పద్ధతులు శరత్ కి వివరించారు. ప్రజలు కృత్రిమ సంపాదనకు అలవాటుపడి వ్యవసాయ పొలాలను కార్పొరేట్ వ్యవస్థలకు అప్పజెప్పి రాబోవు తరాలకు ఆహార ఉత్పత్తులలో పోషకాశక్తి లేక యువత నిర్వీర్యం అయ్యే దిశగా అడుగులు వేస్తున్నారని ఇది ప్రమాదానికి సూచిక అని హెచ్చరించారు.మీలాంటి ఉన్నత విద్యావంతులు వ్యవసాయ రంగాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషిచేస్తున్నందుకు అభినందనలు అని అన్నారు. మాజీ మంత్రి తన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి విలువైన సలహాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## లండన్ చేరుకున్న సీఎం జగన్..

**టీ మీడియా మే 18,లండన్:**
ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ ముగియడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లారు. శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడ (గన్నవరం ఎయిర్‌పోర్ట్) నుంచి బయల్దేరి వెళ్లిన సంగతి తెలిసిందే. శుక్రవారం రాత్రి బయలుదేరిన సీఎం జగన్..శనివారం మధ్యాహ్నం లండన్ చేరుకున్నారు. జగన్ లండన్ విమానాశ్రయంలో దిగగానే.. అక్కడ కూడా జై జగన్ అంటూ నినాదాలు మారుమోగాయి. ఎయిర్‌పోర్ట్‌లో ఫ్లైట్ దిగి కారు ఎక్కుతుండగా అభిమానులు జై జగన్ అంటూ నినాదాలు చేశారు. చిరునవ్వుతో జగన్ ఎయిర్‌పోర్టులో ఉల్లాసంగా కనిపించారు. ఈ నెల 31వ తేదీ తిరిగి సీఎం వైఎస్ జగన్ బెజవాడ చేరుకోనున్నారు.






## మహానంది క్షేత్రంలో భక్తుల రద్దీ

**టీ మీడియా,మే18, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం భక్తుల రద్దీతో సందడి నెలకొంది. వరుసగా సెలవు దినాలు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల చెందిన భక్తులే కాక, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో మహానందికి తరలివచ్చారు. తెల్లవారుజామున నుండే భక్తులు కోనేరులలో పుణ్య స్నానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని వినాయక, గరుడనంది,కోదండ రామాలయం ఆలయాలను సందర్శించారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు.క్షేత్ర పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడింది. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు స్వామి అమ్మవార్ల దర్శనం నిర్విరామంగా కొనసాగింది.




## నాణ్యమైన విద్య అందించాలి

**టీ మీడియా,మే18,గోదావరిఖని ప్రతినిధి:**
సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సిలబస్ ప్రవేశపెట్టి నాణ్యమైన విద్య అందించాలని సింగరేణి కోల్ మైండ్స్ కార్మిక సంఘ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య శనివారం హైదరాబాదులో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ కు మెమరండం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ కార్మికుల పిల్లల భవిష్యత్తుకు మెరుగైన విద్య అందించుటకు కార్పొరేట్ పాఠశాలలను మరిపించే విధంగా విద్య సదుపాయాలు అందించాలని, ప్రతి సంవత్సరం వేలకోట్ల రూపాయల లాభాలు అర్జిస్తున్న సంస్థ సింగరేణి కాలరీస్ కార్మికుల వేతనాల నుండి కార్పొరేట్ స్కూల్స్ దోపిడీ చేస్తున్నాయని క్రమశిక్షణ రాహిత్యంతో భవిత భవిష్యత్తును ఉల్లంఘిస్తున్నారని క్రమశిక్షణ కలిగిన సెంట్రల్ సిలబస్ ద్వారా మంచి నైపుణ్యాత సాధించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాల తరబడి విద్యా విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న సింగరేణి యాజమాన్యం కార్పొరేట్ విద్యను అందించుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి దాడి శ్రీధర్ రెడ్డి, జయపూర్ పవర్ ప్లాంట్ ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, జాయింట్ సెక్రటరీ పెద్దిరెడ్డి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వాసవి మాత జయంతి వేడుకలు

**టీ మీడియా,మే 18, మహానంది:**
మహానంది ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో వాసవి మాత జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం మహానంది క్షేత్రంలోని ఆర్యవైశ్య కులదైవమైన విశ్వజనని లోకమాత వాసవి మాత జయంతిని పురస్కరించుకొని, అభిషేకాలు, అర్చనలు చేశారు. పది సంవత్సరాలలోపు బాలికలకు కన్య పూజలను చేశారు.ఈ పూజా కార్యక్రమంలోమహిళలుపాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**టీ మీడియా మే 18 చిన్నంబావి:**
మండలం అమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బచ్చలకూర చిన్న రాముడు గత కొన్ని రోజుల క్రితం మృతి చెందడం తో వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల వినతి మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావు,స్పందిస్తూ బచ్చలకూర చిన్న రాముడు, కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ బిచుపల్లి యాదవ్,ద్వారా ఇరువై వేల రూపాయల ఆర్థిక సాయాన్ని చిన్న రాముడు ,కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమం లో బిచుపల్లి యాదవ్,తో పాటు మండల యువ నాయకులు కిరణ్ కుమార్ గౌడ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి,ప్రభంజన్ గౌడ్, ఈశ్వరయ్య,ఈశ్వర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,నరసింహ,వెంకటేశ్వర్లు,దేవయ్య గౌడ్,సత్య రెడ్డి,విష్ణు,పరమేష్ రెడ్డి,వెంకటస్వామి గౌడ్,మోహన్ గౌడు,పరశురాం,తదితరులు,పాల్గొన్నారు.



# మూడు జిల్లాలకు ఎస్పీల నియామకం

**టీ మీడియా మే 18, అమరావతి :**
ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేళ పల్నాడు, అనంతపురం, తిరుపతి ఎస్పీలపై ఈసీ వేటు వేసిన విషయం విదితమే. ఈ మూడు జిల్లాలకు ఎస్పీలను నియమించారు. ఈ మేరకు ఎన్నికల సంఘం శనివారం ఆదేశాలు జారీ చేసింది. పల్నాడు జిల్లా కలెక్టర్‌గా శ్రీకేశ్ లత్కర్ నియమితులయ్యారు.పల్నాడు జిల్లాకు మల్లికా గార్గ్, తిరుపతి జిల్లాకు హర్షవర్ధన్, అనంతపురం జిల్లాకు గౌతమి శాలి ఎస్పీగా నియమితులయ్యారు. కాగా, ఆయా జిల్లాల్లో ఎస్పీల నియామకం కోసం అర్హుల జాబితా పంపాలని ఇటీవలే ఏపీ సీఎస్ జవహర్ రెడ్డికి ఈసీ లేఖ రాసింది. ఎస్పీ స్థాయి ఐపీఎస్ అధికారులు లేరని సీఎస్ జవహర్ రెడ్డి 3 పోస్టులకు ఐదుగురి పేర్లను మాత్రమే పంపారు.ఈసీ అభ్యంతరం వ్యక్తం చేసి, ఒక్కో పోస్టుకు ముగ్గురి పేర్లు చొప్పున పేర్లను ప్రతిపాదించాలని చెప్పింది. దీంతో చివరకు తొమ్మిది మంది పేర్లు పంపినట్లు తెలుస్తోంది. దీంతో ఆయా జిల్లాలకు ఎస్పీల నియామకాన్ని ఎన్నికల సంఘం పూర్తి చేసింది.



### డీజీపీతో సిట్ సారథి వినీత్ బ్రిజ్ లాల్ భేటీ

డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో సిట్ సారథి వినీత్ బ్రిజ్ లాల్ శనివారం భేటీ అయ్యారు. సుమారు 30 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. పోలింగ్ అనంతరం హింస జరిగిన ప్రాంతాలకు సిట్ టీమ్స్ ఇప్పటికే వెళ్లినట్టు డీజీపీకి వినీత్ తెలిపారు. ఇప్పటి వరకు అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో నమోదైన ఎఫ్ఆర్ఐలను ముందు సిట్ పరిశీలించనుందని చెప్పారు. ఎఫ్ ఐ ఆర్ లలో ఉన్న సెక్షన్లు సరిపోతాయా, లేక సెక్షన్లు మార్చాలా అనే దానిపై నిర్ణయం సిట్ తీసుకోనుందన్నారు. ఇప్పటి వరకు కేసులు కట్టక పోతే కొత్తగా ఎఫ్ ఐ ఆర్ లను సిట్ నమోదు చేయించనుంది. కేసులు నమోదు చేసిన తర్వాత దర్యాప్తు పురోగతి పరిశీలించి అరెస్టులపై సిట్ ఆరా తీస్తోంది. సిట్ పనితీరును డీజీపీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు.

### సిట్ అధికారులను కలిసిన వర్ల రామయ్య

డీజీపీ కార్యాలయంలో సిట్ ఉన్నతాధికారులను టీడీపీ నేత వర్ల రామయ్య కలిశారు. పోలింగ్ అనంతరం రాష్ట్రంలో టీడీపీ నేతలు, కార్యకర్తలపై జరిగిన దాడులకు సంబంధించిన వివరాలను సిట్ అధికారులకు అందజేశారు. దర్యాప్తు ఎటువంటి ఒత్తిడి లేకుండా పారదర్శకంగా జరపాలని అధికారులను కోరారు. వైసీపీ నాయకులు చేసిన దాడులకు సంబంధించిన ఆధారాలు ఉన్న పెన్ డ్రైవ్ ని సిట్ అధికారులకు అందజేశారు.



## విజయవాడ నుండి ముంబైకి డైలీ ఫ్లైట్

- టికెట్ ధర రూ.5600 లు

**టీ మీడియా మే 18, గన్నవరం (విజయవాడ) :**
విజయవాడ నుండి ముంబైకి ఫ్లైట్ లో వెళ్లాలనుకునేవారికి తాజాగా%ా% ఎయిర్ ఇండియా కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. బెజవాడ నుంచి దేశ వాణిజ్య రాజధాని ముంబైకి మరికొద్ది రోజుల్లో డైలీ విమాన సర్వీసు ప్రారంభం కాబోతోంది. జూన్ 15న ఎయిర్ ఇండియా సంస్థ 180 మంది ప్రయాణికుల సామర్థ్యం ఉన్న భారీ బోయింగ్ ఏ320 విమాన సర్వీసును ప్రారంభించనుంది. ప్రారంభ ఆఫర్‌గా టికెట్ ధరను రూ.5600గా నిర్ణయించారు. ఈ ధర మారే అవకాశం కూడా ఉంది. ప్రతి రోజూ రాత్రి 7.10 గంటలకు విజయవాడ నుంచి విమానం బయలుదేరి రాత్రి 9 గంటల కల్లా (గంటా యాభై నిమిషాలు) ముంబైకి చేరుతుంది. చాలా కాలంగా విజయవాడ నుంచి ముంబైకి రెగ్యులర్ విమాన సర్వీసు కావాలని పలు వినతులు వచ్చాయి. దీనికి సంబంధించి రాజకీయ నేతలు కూడా కేంద్రానికి లేఖలు రాశారు. ఆక్యుపెన్సీ పైన విమానయాన సంస్థలు ఆరా తీశాయి. తాజాగా ఎయిర్ ఇండియా ఈ కీలక నిర్ణయం ప్రకటించింది.విజయవాడ నుంచి ముంబైకి విమాన సర్వీసు కావాలని నగరంలో వ్యాపారుల నుంచి ఎప్పటి నుంచో ఉన్న డిమాండ్ ఉంది. దీన్ని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి విమానయాన సంస్థల దృష్టికి తీసుకెళ్లగా ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ వెంటనే స్పందించింది. ప్రారంభ ఆఫర్‌గా కేవలం రూ.5600లకే ముంబైకి ప్రయాణించే అవకాశాన్ని కల్పించింది. సాధారణ ధరలతో పోల్చుకుంటే రూ.4600 ఆఫర్ ఇచ్చింది. గన్నవరం నుంచి పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎయిర్ ఇండియా విమానం కు వచ్చే స్పందన చూసిన తరువాత ఇతర విమాన యాన సంస్థలు ముందుకు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



## నగరాన్ని ముంచెత్తిన భారీ వర్షం.. ఏడుగురి మృతి

**టీ మీడియా మే 18,హ్యూస్టన్:**
అమెరికాలోని హ్యూస్టన్ సిటీని భారీ వర్షం ముంచెత్తింది.. గంటకు 160 కి.మీ. వేగంతో పెనుగాలులు వీయడంతో భారీ వృక్షాలు సైతం నేలకొరిగాయి. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో నగరంలోని పలు ఏరియాలలో అంధకారం నెలకొంది. భారీ వర్షాలకు సిటీతో పాటు టెక్సస్ రాష్ట్రంలో శుక్రవారం సాయంత్రం వరకు మొత్తం ఏడుగురు చనిపోయారని అధికారులు తెలిపారు. చెట్లు విరిగిపడడం, పలు చోట్ల గోడలు కూలిన ఘటనలలో పలువురికి గాయాలయ్యాయని వివరించారు. పెనుగాలుల కారణంగా సిటీలోని రెండు ప్రధాన విమానాశ్రయాల్లో విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షం కారణంగా వీధులు నదులను తలపిస్తున్నాయి. హ్యూస్టన్ లో మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందుగా హ్యూస్టన్ లోని స్కూళ్లకు ఆదివారం వరకు సెలవులు ప్రకటించింది. ఈమేరకు సిటీ మేయర్ జాన్ విట్‌మైర్ మీడియాతో మాట్లాడుతూ.. ఈదురుగాలులతో కూడిన వర్షానికి సిటీలో పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయని చెప్పారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని, విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సుడిగాలులు వీచే ప్రమాదం ఉందనే హెచ్చరికల నేపథ్యంలో ఇళ్లకే పరిమితం కావాలని సిటీ వాసులకు విజ్ఞప్తి చేశారు.

## ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పూజలు..

**టి మీడియా,మే 18,యాదగిరిగుట్ట :**
మండలం సైదాపూరం శనివారం, ధన్వంతరి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలోని నిర్వహిస్తున్న హెూమంలో పాల్గొన్నారు. బీర్ల ఐలయ్య కి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, మాజీ ఉపసర్పంచ్ దుంబాల సురేఖ వెంకటరెడ్డి, శిఖ ఉపేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## వేదనలోనూ వీడని వితరణ

- కుమారుని స్మృతిలో అన్నదానం

**టీ మీడియా, మే18,గోదావరిఖనిప్రతినిధి:**
తమ కుమారుల జయంతులను, వర్ధంతులను పురస్కరించుకొని గత మూడు సంవత్సరాలుగా ప్రతి ఏటా అనాథ పిల్లలకు వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న రామిల్ల రామలింగం-మంగళ దంపతులు అభినందనీయులని ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కే.స్వామి, ప్రముఖ కళాకారులు మేజిక్ రాజా ప్రశంసించారు. స్థానిక మార్కండేయ కాలనీకి చెందిన రామిల్ల రామలింగం-మంగళ దంపతుల చిన్న కుమారుడు రవీంద్ర కుమార్ మూడు సంవత్సరాల క్రితం కరోనాతో మృతి చెందగా, ఆయన 3వ వర్ధంతిని పురస్కరించుకొని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి విఠల్ నగర్ లోని అమ్మ పరివార్ ఆశ్రమంలోని పిల్లలకు, వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్వామి, రాజా మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాల్సిన వయసులో మూడు సంవత్సరాల క్రితం నెల రోజుల వ్యవధిలోనే రామలింగం-మంగళ దంపతుల ఇద్దరు కుమారులు కరోనా కాటుకు మృత్యువాత పడడం విచారకరమన్నారు. వారి జ్ఞాపకాలలో గత మూడు సంవత్సరాలుగా వారి కుటుంబ సభ్యులు ప్రతిఏటా దివంగతులైన తమ కుమారుల జయంతులు, వర్ధంతులను పురస్కరించుకొని దాతృత్వ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తమ పుట్టినరోజులు, పెళ్లిరోజులు, తమ కుటుంబ సభ్యుల జయంతులు, వర్ధంతులను ఆర్భాటంగా చేసుకోవడంకాక, ఆపన్నులకు వితరణ చేసే కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామలింగం కుటుంబ సభ్యులు శైలజ, రాజేంద్ర కుమార్, జ్యోతి, మహేంద్ర కుమార్, సుప్రియ, వైష్ణవి, విశ్వజిత్, వనుష్ణ, నిత్య సాయి, మాస్టర్ రామిల్ల రవీంద్ర కుమార్, క్రితిక్, గురుపాదంతో పాటు చంద్రపాల్, సంస్థ నిర్వాహకులు నాగరాజు, కరణ్ తదితరులు పాల్గొన్నారు.




## చందు వివాహేదర సంబంధం కొనసాగిస్తున్నారు

- భార్య శిల్ప స్పందన

**టీ మీడియా మే 18,హైదరాబాద్:**
గత ఐదు సంవత్సరాల నుంచి పవిత్రతో తన భర్త చందు వివాహేదర సంబంధం కొనసాగిస్తున్నారని ఆయన భార్య శిల్ప తెలిపారు. బుల్లితెర నటుడు చందు ఆత్మహత్యపై భార్య శిల్ప స్పందించారు. త్రినయిని సీరియల్ ప్రాజెక్ట వచ్చినప్పటి నుంచి వారి మధ్య అక్రమ సంబంధం ఉందని, ఆమె మాయలో పడి తనని పట్టించుకోలేదని, తన కుటుంబాన్ని కూడా వదిలేశాడని ఆమె పేర్కొన్నారు. ఆయన తన వెంటపడి ప్రేమపెండ్లి చేసుకున్నాడని, ప్రస్తుతం మాకు ఇద్దరు పిల్లల ఉన్నారని తెలియజేశారు. వివాహం తరువాత అక్రమ సంబంధాలనేవి కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన పరిస్థితి కూడా అలాగే ఉందని శిల్ప వివరించారు. పవిత్ర హఠాన్మరణంతో చందు తీవ్ర ఒత్తిడికి గురయ్యాడని, ఇటీవల కత్తితో కోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని, పవిత్ర దగ్గరకు వస్తున్నానని ఆయన తన ఇన్‌స్టాగ్రామ్‌లో సందేశం పెట్టారన్నారు. వెంటనే ఆయనకు ఫోన్ చేశానని లిఫ్ట్ చేయలేదని, దీంతో తనకు తెలిసిన వారిని చందు ఫ్లాట్‌కు పంపించానని చెప్పారు. అప్పుడు ఆయన ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిసిందన్నారు. తనకు, తన బిడ్డకు న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు. పవిత్రతో కలిసి చందు ఓ ప్రాజెక్టు విషయంలో బెంగళూరు వెళ్లి హైదరాబాద్‌కు వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రమాదంలో చంద్రు తీవ్రంగా గాయపడ్డాడు. రక్తపు మడుగులో చందు కనిపించడంతో పవిత్ర అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు. గుండెపోటుతో చనిపోయిందని వైద్యులు వెల్లడించిన విషయాన్ని చందు మీడియాకు తెలిపారు. చందు ఆత్మహత్య చేసుకోవడమనేది సంచలనం సృష్టించింది.



## శ్రీ చైతన్య విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి


- డీఈఓ నారాయణరెడ్డి కి వినతిపత్రం

**టీ మీడియా మే 18,భువనగిరి:**
ఎలాంటి పర్మిషన్ లేకుండా జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థల పేరుతో అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఈఓ నారాయణరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు లు మాట్లాడుతూ.. జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థల పేరుతో జిల్లా వ్యాప్తంగా అడ్మిషన్ల కొరకు బస్సులను తిప్పుతూ అడ్మిషన్లు తీసుకుంటున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి, పర్మిషన్ లేకుండా నడిపిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు, ఈ విద్యాసంస్థలు అమాయక తల్లిదండ్రులను మోసం చేసి లక్షలాది ఫీజులు వేసుకొని మోసం చేయాలని చూస్తున్న , విద్యాసంస్థలకు అనుమతి ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని పర్మిషన్ లేకుండా శ్రీ విద్యాసంస్థలు అడ్మిషన్ల కోసం గ్రామాలకు బస్సులను తిప్పుతున్నారనీ ఆరోపించారు. ఈ విద్యా సంస్థలకు అడ్మిషన్ ఇవ్వకుండా వాటిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ విద్యాసంస్థలను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని భువనగిరి, మోత్కూరు, వలిగొండ ప్రాంతాల్లో ప్రారంభించడం జరిగిందనీ లేనియెడల ఈ విద్యాసంస్థలకు పర్మిషన్ పర్మిషన్ ఇస్తే జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను సేకరించి పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు. డిఈ ఓ స్పందిస్తూ విచారణ జరిపి, చర్యలు తీసుకోనున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వేముల నాగరాజు ఈర్ల రాహుల్ భవాని శంకర్ లు పాల్గొన్నారు.




## సీసాల్లో పెట్రోలు, డీజిల్ నింపొద్దు: ఈసీ

**టీ మీడియా మే 18,అమరావతి:**
ఏపీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని పెట్రోలు బంకుల నిర్వాహకులకు ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. సాధారణ ఎన్నికల నియామవళి ప్రకారం కంటెయినర్లు, సీసాల్లో పెట్రోలు, డీజిల్ నింపవద్దని సూచించింది. ఓట్ల లెక్కింపు తదుపరి చర్యలు పూర్తయ్యే వరకు వాహనాలకు మాత్రమే ఇంధనం నింపాలని ఆదేశించింది. పౌరసరఫరాలశాఖ ద్వారా రాష్ట్రంలోని పెట్రోల్, డీజిల్ బంకు యజమానులకు నోటీసులు అందాయి. అందులోని నిబంధనలు ఉల్లంఘిస్తే బంకు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈసీ, పౌరసరఫరాలశాఖ ఆదేశాలను యజమానులందరూ తప్పనిసరిగా పాటించాలని డీలర్ల సమాఖ్య అధ్యక్షులు రావి గోపాలకృష్ణ కోరారు.





## భారీ అగ్నిప్రమాదం

- మంటల్లో చిక్కుకున్న విద్యార్థులు

**టి మీడియా,మే 18, సిల్చార్:**
అస్సాం లోని సిల్చార్‌లో భారీ అగ్నిప్రమాధం చోటుచేసుకుంది. సిల్చార్‌లోని ఒక భవనంలో కంప్యూటర్ ఇన్స్టిట్యూట్‌ను నడుపుతున్నారు. కాగా ఆ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్‌లో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. అయితే మంటలు వ్యాపించిన సమయంలో తరగతి గదిలో విద్యార్థులు ఉన్నారు. దీనితో విద్యార్థులందరూ మంటల్లో చిక్కుకున్నారు. కాగా ఈప్రమాదం గురించి స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందిచారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. అలానే మంటల్లో చిక్కుకున్న విద్యార్థులను రక్షించేందుకు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. అయితే మంటల్లో చిక్కుకున్న విద్యార్థుల్లో కొందరు బయాందోళనకు గురై కిటికీలో నుండి కిందకి దూకుతున్నారు. కాగా అగ్నిప్రమాధం షార్ట్‌సర్క్యూట్ కారణంగానే జరిగినట్టు తెలుస్తోంది.



## మృతి చెందిన ఏజెన్సీ ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం

**టీ మీడియా మే18, మహానంది:**
మహానంది దేవస్థానంలో అనేక సంవత్సరాలుగా ఎలగాని గోవింద్ అనే వ్యక్తి ఏజెన్సీలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి కింద పడి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఆలయ ఏఈవో వెంకటేశ్వర్లు, సిబ్బంది వెంటనే నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. శనివారం ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, ఏఈవోలు వెంకటేశ్వర్లు, మధు, వేద పండితులు రవిశంకర అవధాని, సిబ్బంది మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని వారి స్వగృహం వద్ద, వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మహానంది దేవస్థానం తరపున ఉద్యోగస్తులు అందరూ కలిసి రూ. 53,000 రూపాయలను ఆర్థిక సహాయంగా గోవింద్ భార్యకు అందించారు. ఈ సందర్భంగా ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...గోవింద్ ఉద్యోగంలో చేరిన నాటినుండి, దేవస్థానంలో అన్ని పనులు చేస్తూ, ప్రతి ఒక్కరికి తలలో నాలుకలా ఉంటూ, మహానంది క్షేత్రంలో అతను లేనిదే కొన్ని పనులు జరగవు, అనే స్థాయికి ఎదిగి, దేవస్థానంలో ఒక ముఖ్య భూమిక పోషిస్తూ వచ్చారని, నేడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని, ఉద్యోగ సంఘం తరపున కొనియాడారు.అతను పేదవాడు కావడంతో, అతని ద్వారానే ఆ కుటుంబ పోషణ జరుగుతోందని, ప్రస్తుతం అతను గతించిన కారణంగా, ఆ కుటుంబానికి చేయూతను ఇవ్వవలసిన బాధ్యతగా, ఈ నగదును ఉద్యోగులు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.




## మహానంది క్షేత్రంలో భక్తుల రద్దీ

**టీ మీడియా,మే18, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం భక్తుల రద్దీతో సందడి నెలకొంది. వరుసగా సెలవు దినాలు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల చెందిన భక్తులే కాక, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో మహానందికి తరలివచ్చారు. తెల్లవారుజామున నుండే భక్తులు కోనేరులలో పుణ్య స్నానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని వినాయక, గరుడనంది,కోదండ రామాలయం ఆలయాలను సందర్శించారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు.క్షేత్ర పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడింది. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు స్వామి అమ్మవార్ల దర్శనం నిర్విరామంగా కొనసాగింది.